పెన్ పవర్
తెలంగాణ రౌండప్
శనివారం 22 మార్చి 2025 పేజీలు 8

## తెలంగాణలో గ్రామీణ రోడ్లకు టోల్ ఛార్జీలు వేయం



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర పరిధిలో నిర్మించే రోడ్లకు టోల్ ఛార్జీలు వేయబోమన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. బీఆర్ఎస్ హయాంలో రహదారులు దారుణంగా ఉన్నాయన్నారు. రోడ్ల నిర్మాణంలో కమిషన్లు రావనే బీఆర్ఎస్ నిర్మించలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో సిరిసిల్ల గజ్వేల్, సిద్దిపేటలోనే రోడ్లు వేశారని చెప్పారు. సింగరేణి మినరల్ ఫండ్ తో 3సెగ్మెంట్ లోనే రోడ్లు వేసుకున్నారని చెప్పారు. గ్రామం నుంచి మండలం వరకు డబుల్ రోడ్డు వేస్తామన్నారు. కాంట్రాక్టర్లకు

-2 లో

### ప్రజాప్రతినిధులపై కేసు

## విచారణ పురోగతి మీద హైకోర్టులో విచారణ

- వివిధ కోర్టుల్లో ప్రజాప్రతినిధులపై 309కి పైగా కేసులు ఉన్నాయన్న ఏఏజీ
- విచారణలో పురోగతిపై కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కోరిన ఏఏజీ
- మార్చి 31 వరకు కేసుల పురోగతి తెలపాలని ఏఏజీకి హైకోర్టు ఆదేశం




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజాప్రతినిధులపై కేసుల విచారణ పురోగతిపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణలోని వివిధ కోర్టుల్లో ప్రజాప్రతినిధులపై 309కి పైగా కేసులు ఉన్నాయని అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) కోర్టుకు తెలిపారు. విచారణలో పురోగతిపై కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ అంశంపై హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం విచారణ జరిపింది. మాజీ ఎంపీ హరిరామజోగయ్య దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని కలిపి విచారణ జరిపింది. జగన్‌పై నమోదైన సీబీఐ, ఈడీ కేసులను వేగంగా విచారించాలని హరిరామజోగయ్య గతంలో ఫిర్యాదు చేశారు. విచారణ వేగవంతం చేయాలని హైకోర్టు ఆదేశించినట్లు హరిరామజోగయ్య తరఫు న్యాయవాది తెలిపారు. మార్చి 31వ తేదీ వరకు ఉన్న కేసుల పురోగతిని తెలపాలని ఏఏజీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.





# వడగళ్లు తెచ్చిన నష్టం

- రాష్ట్రంలో పలుచోట్ల అకాల వర్షాలు
- వరి, మొక్కజొన్న, మామిడి రైతులకు నష్టం
- కుమురం భీం జిల్లాలో గోడ కూలి ఒకరి మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో శుక్రవారం పలుచోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. కొన్ని ప్రాంతాల్లో వడగళ్లు కురిసి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. అత్యధికంగా నిర్మల్ జిల్లా ముథోల్‌లో 2 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. నిజామాబాద్, మెదక్, సిద్దిపేట, మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో పలుచోట్ల ఓ మోస్తరు వర్షం కురిసింది. వడగళ్ల వానతో పొట్ట దశలోని ధాన్యపు గింజలు, మామిడి పూత, కాయలు రాలిపోయాయి. మొక్కజొన్న పంట నేలవాలింది. ఇన్నాళ్లూ కంటిరెప్పలా కాపాడుకున్న పంట పది నిమిషాల్లో నేలపాలైదంటూ రైతులు కన్నీరుమున్నీరయ్యారు. కుమురం భీం జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని నౌగాంబస్తీలో ఇంటి గోడ కూలి చందెకర్ దౌలత్(79) అనే వ్యక్తి మృతిచెందారు. మరోవైపు అప్పటి దాకా మండుటెండలో అల్లాడిన ప్రజలు ఒక్కసారిగా కురిసిన వర్షాలతో చల్లదనాన్ని ఆస్వాదించారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో శుక్రవారం ఉదయం నుంచి హైదరాబాద్ నగరంలో

-2 లో

## కాంగ్రెస్ ప్రభుత్వం రోజుకు రూ. 1,700 కోట్లు, నిమిషానికి రూ. 1 కోటికి పైగా అప్పు చేస్తోంది



- తెలంగాణ అప్పు రూ. 8.6 లక్షల కోట్లుగా ఉందన్న మహేశ్వర్ రెడ్డి
- తెలంగాణలో ఒక్కో వ్యక్తిపై రుణభారం రూ. 2.27 లక్షలు ఉందన్న బీజేపీ నేత
- యూపీఏ హయాం కంటే ఎన్డీయే హయాంలో రాష్ట్రాలకు నిధుల వాటా పెరిగిందని వెల్లడి

-2 లో

## రోడ్లు లేక మా జిల్లాలో పిల్లనిచ్చే పరిస్థితి లేదు



- తెలంగాణ శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆసక్తికర సంభాషణ
- రోడ్ల నిర్మాణం అశంపై మంత్రి కోమటిరెడ్డి, హరీశ్‌రావు మధ్య డైలాగ్ వార్
- బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రమంతటా రోడ్లు వేశామన్న మాజీ మంత్రి
- మా వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక అబ్బాయిలకు పిల్లనిచ్చే పరిస్థితి కూడా లేదన్న స్పీకర్
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కౌంటర్‌కు సభలో కొద్దిసేపు నవ్వులు

-2 లో

# వడగళ్లు తెచ్చిన నష్టం

- మొదటి పేజి తరువాయి

గాలులు వీచాయి. మధ్యాహ్నం తర్వాత వాతావరణం మేఘావృతమైంది. దీంతో గరిష్ఠ ఉష్ణోగ్రత 35.8 డిగ్రీలకు తగ్గడంతో జనం ఎండ నుంచి ఉపశమనం పొందారు. రాష్ట్రంలో అన్నిచోట్లా సాధారణం కన్నా దిగువకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. శని, ఆది, సోమవారాల్లోనూ పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయని సూచించింది. గాలి వేగం గంటకు 30–40 కి.మీ. ఉండే అవకాశం ఉందని వెల్లడించింది.

# తెలంగాణలో గ్రామీణ రోడ్లకు టోల్ ఛార్జీలు వేయం

- మొదటి పేజి తరువాయి

చెల్లించే 40 శాతంకూడా తామే చెల్లిస్తామన్నారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. హరీశ్ రావు మంచి నాయకుడు ఇంతలా అబద్ధాలు ఆడటం బాగలేదన్నారు . ఎన్నికల ముందు బీఆర్ఎస్ ఓఆర్ఆర్ ను అప్పనంగా అమ్మేసిందని ఆరోపించారు. ఓఆర్ఆర్ విలువ లక్ష కోట్లకు పైనే ఉంటుందన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడి కేవలం 7 వేల 300 కోట్లు కట్టబెట్టారని చెప్పారు. కోకాపేటల భూములు మీ బినామీ సంగతి రాష్ట్రమంతా తెలుసన్నారు. హరీశ్ ను ముందు పెట్టి వెనుక ఇద్దరు, ముగ్గురు నడిపిస్తున్నారని విమర్శించారు కోమటిరెడ్డి

# కాంగ్రెస్ ప్రభుత్వం రోజుకు రూ. 1,700 కోట్లు, నిమిషానికి రూ. 1 కోటికి పైగా అప్పు చేస్తోంది

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిరోజు సుమారు రూ. 1,700 కోట్లకు పైగా అప్పు చేస్తోందని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం అప్పు రూ. 8.6 లక్షల కోట్లకు చేరిందని ఆయన పేర్కొన్నారు. శాసనసభలో బడ్జెట్‌పై జరిగిన చర్చ సందర్భంగా మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమిషానికి రూ. 1 కోటికి పైగా అప్పు చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తిపై రుణభారం రూ. 2.27 లక్షలుగా ఉందని వెల్లడించారు. ఇంత భారీ స్థాయిలో రుణాలు ఉంటే తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. యూపీఏ హయాం కంటే ఎన్డీయే హయాంలో ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రాలకు పెరిగాయని ఆయన స్పష్టం చేశారు. యూపీఏ హయాంలో రాష్ట్రాలకు కేంద్ర పన్నుల్లో వాటా 32 శాతం మాత్రమే ఉండగా, నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ వాటాను 10 శాతం పెంచి 42 శాతానికి చేర్చారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం పన్నుల్లో వాటాను పెంచినప్పటికీ విమర్శలు చేయడం సముచితం కాదని ఆయన హితవు పలికారు.

## రోడ్లు లేక మా జిల్లాలో పిల్లనిచ్చే పరిస్థితి లేదు


**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్ చేసిన వ్యాఖ్యలు నవ్వులు పూయించాయి. రోడ్ల నిర్మాణం అంశంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు మధ్య గట్టి చర్చ జరిగింది. ఈ క్రమంలో తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు వేశామని హరీశ్‌రావు అన్నారు. దాంతో మధ్యలో కలుగజేసుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్... మా వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక అబ్బాయిలకు పిల్లనిచ్చే పరిస్థితి కూడా లేదన్నారు. అంతే... స్పీకర్ కౌంటర్‌కు సభలోని సభ్యులందరూ ఒక్కసారిగా పగలబడి నవ్వేశారు. కాంగ్రెస్ సభ్యులు షేమ్ షేమ్ అంటూ నినాదాలు చేయగా... పాత మండలాల ప్రకారం అన్ని మండలాల్లో రోడ్లు వేశామని హరీశ్‌రావు వివరించారు.

# బిజెపి నూతన జిల్లా అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**తిరుమలాయపాలెం,పెన్ పవర్, మార్చి 21.** ఇటీవల నూతనంగా బిజెపి పదవి బాధ్యతలు చేపట్టిన నెల్లూరు కోటేశ్వరరావును బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు ఇందూరి మహేష్, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ నల్లగట్టు ఉపేందర్, ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నల్లగట్టు ప్రవీణ్ కుమార్ ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు.లి

# తక్కువ వడ్డీకి రుణాలివ్వండి.. నాబార్డు ఛైర్మన్‌కు సీఎం విజ్ఞప్తి



**హైదరాబాద్ పెన్ పవర్:** సీఎం రేవంత్ రెడ్డితో నాబార్డ్ ఛైర్మన్ షాజీ కేవీ సమావేశం అయ్యారు. ఆర్ఐడీఎఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు ఛైర్మన్ ను సీఎం ఈ సందర్భంగా కోరారు. మైక్రో ఇరిగేషన్ కు నిధులు ఇవ్వాలన్నారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయడంతో పాటు, కొత్తగా మరిన్ని సొసైటీలను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదే విధంగా స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని కోరారు.

నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువ ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలన్నారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డ్ ఛైర్మన్ షాజీ కేవీ ప్రతిపాదించారు.

# హరీష్ కు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి కౌంటర్

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ సందర్భంగా అధికార కాంగ్రెస్–విపక్ష బీఆర్ఎస్ మధ్య మాటలయుద్ధం తారాస్థాయికి చేరింది. ఓ వైపు సభ్యులు.. మరోవైపు మంత్రులు దుమ్మెత్తి పోసుకున్నారు. మంత్రి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెల గారడీ అని, ప్రజలను మాయ చేసే ప్రయత్నం చేశారన్నారు బీఆర్ఎస్ సభ్యుడు హరీష్‌రావు. హామీలపై గాలిలో మేడలు కట్టారని మండిపడ్డారు.దీని ప్రభావం రాష్ట్ర ఆదాయంపై పడుతుందన్నారు. ఆదాయం అంతకంతకూ పడిపోతుందని, మంత్రి ఏం చేస్తారో చెప్పాలన్నారు. లేకుంటే ప్రభుత్వ భూములు అమ్మాలన్నారు. గచ్చిబౌలిలో భూముల ద్వారా రూ.30వేల కోట్లు రాబట్టాని ప్లాన్ చేశారన్నారు. ఇప్పుడేమో హెచ్ఎండీఏ ఆస్తులు తాకట్టు పెట్టి రూ.20 వేల కోట్ల తెస్తామని అసెంబ్లీ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదన్నారు. రూ. 2 లక్షల లోపు రుణం ఉన్న రైతులతోపాటు రూ.2 లక్షల పైచిలుకు అప్పులు ఉన్నవారికి రుణమాఫీ చేయాలన్నారు. పూర్తిగా రుణమాఫీ చేసినట్టు నిరూపిస్తే తాను ప్రభుత్వానికి క్షమాపణ చెబుతానన్నారు. ఇదే క్రమంలో పదే పదే ప్రభుత్వం భూములను అమ్మేందుకు ప్రయత్నం చేస్తోందని చెప్పడంపై మండిపడ్డారు మంత్రి కోమటిరెడ్డి.

బడ్జెట్ అంశం వదిలి మిగతా అంశాలను హరీష్‌రావు ప్రస్తావించడంపై అధికార పార్టీ రియాక్ట్ అయ్యింది. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎన్నికలకు రెండు నెలల ముందు అవుట్ రింగురోడ్డును కమిషన్ల కోసం కక్కుర్తి పడి లీజుకు ఇచ్చిన ఘన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని దుయ్యబట్టారు మంత్రి కోమటిరెడ్డి. రూ.7300 కోట్లకు అమ్ముకున్న వీళ్లు, భూముల అమ్మకాల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఎక్సైజ్ షాపుల విషయంలో ఇలాగే చేశారన్నారు.భూముల అమ్మకాలు గురించి చెప్పకనే చెప్పారు. కోకాపేట్ భూముల వేలం గురించి అందరికీ తెలుసన్నారు. హరీష్‌రావుకు మొత్తం తెలీదని, ఆయనను ముందు పెట్టి వెనుక నుంచి ఎవరో మాట్లాడిస్తున్నారని అన్నారు. దయచేసి చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. ఈ క్రమంలో ఇరుపక్షాల మధ్య మాటలు ముదిరాయితలసాని మాట్లాడుతూ.. ఈ క్రమంలో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడడంపై అధికార పార్టీ సభ్యులు తరచూ ఇలా మాట్లాడడం సభకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. విపక్ష సభ్యులు లేవనెత్తన అంశాలను మంత్రి భట్టి రాసుకుంటున్నారని అన్నారు.ద

వాటిపై సమాధానం చెబుతారని అన్నారు. ప్రతీసారి ఇలా జరిగితే సభ నడవడం ఇబ్బందిగా ఉంటుందన్నారు. హరీష్‌రావు మాట్లాడిన తర్వాత అధికార పార్టీ సభ్యులు మాట్లాడాలని స్పీకర్‌కు తెలిపారు.శాసనసభాపక్షా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. శ్రీనివాసయాదవ్ నీతులు మాకు చెబుతున్నారని అన్నారు. అటువైపు కూడా చెబితే బాగుంటేదన్నారు. దయచేసి హరీష్‌రావుకు రిక్వెస్ట్ చేశారు. స్లోగన్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. వాస్తవాలకు దగ్గరగా మాట్లాడాలన్నారు. ఇప్పటికే 40 నిమిషాలు మాట్లాడారని, అన్ని రకాల సబ్జెక్టు గురించి ప్రస్తావించారని చెప్పుకొచ్చారు.

# షాకింగ్ కేసు..సభ్యులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం..రాజ్యసభ చైర్మన్





**హైదరాబాద్ పెన్ పవర్:**ఢిల్లీ హైకోర్టు సిట్టింగ్ జడ్జి నివాసంలో భారీ నగదు రికవరీపై శుక్రవారం రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తారు. స్పందించిన చైర్మన్ జగదీప్ ధంకర్ ఈ అంశంపై నిర్మాణాత్మక చర్చకు ఓ యంత్రాంగాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. సభలో అధికార, ప్రతిపక్ష నేతలను సంప్రదించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఢఢిల్లీ హైకోర్టు సిట్టింగ్ జడ్జి ఇంట్లో నగదు రివకరీ ఆరోపణలపై శుక్రవారం రాజ్యసభ మొదటి సెషన్ లో కాంగ్రెస్ ఎంపీ జై రాం రమేష్ ఈ అంశంపై చైర్మన్ స్పందనను కోరారు. న్యాయపరమైన జవాబుదారీతనంపై అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిపై అభిశంసనకు సంబంధించిన పెండింగ్ నోటీసు గురించి కూడా గుర్తు చేశారు.

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యలపై గతంలో 50 మంది పార్లమెంటు సభ్యులు ఛైర్మన్‌కు నోటీసు సమర్పించారని కూడా ఆయన ఎత్తి చూపారు. ఈ అంశంపై పరిశీలించి న్యాయపరమైన జవాబుదారీతనం పెంచే ప్రతిపాదనకు ప్రభుత్వానికి అవసరమైన ఆదేశాలు ఇవ్వాలని చైర్మన్ ను కోరారు.

ఢిల్లీ హైకోర్టు జడ్జి ఇంట్లో నగదు రికవరీపై రాజ్యసభ చైర్మన్ దంఖర్ మాట్లాడుతూ ఆ సంఘటన జరిగిన వెంటనే వెలుగులోకి రాకపోవడం తనను ఇబ్బంది పెడుతోందన్నారు. అలాంటి సంఘటన ఓ పొలిటికల్ లీడర్, ఓ అధికారి లేదా బిజినెస్ మ్యాన్ సంబంధించినది అయితే సంబంధిత వ్యక్తి వెంటనే లక్ష్యంగా మారేవాడని ఆయన అన్నారు.


పారదర్శకంగా, జవాబుదారీగా, ప్రభావవంతంగా ఉండే వ్యవస్థాగత నిర్మాణం అవసరమని ఆయన అన్నారు. సభలోని అధికార, ప్రతిపక్ష నేతలతో సంప్రదించి సెషన్ సమయంలో నిర్మాణాత్మక చర్చకు ఓ యంత్రాంగాన్ని రూపొందిస్తామని చైర్మన్ దంఖర్ చెప్పారు.

# టెన్త్ ఎగ్జామ్‌లో నిర్లక్ష్యం.. ఒక పేపర్‌కు బదులు మరో పేపర్




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. అయితే మంచిర్యాల జిల్లా పదో తరగతి పరీక్షా కేంద్రంలో గందరగోళం నెలకొంది. మంచిర్యాల పట్టణం బాయ్స్ హై స్కూల్ ఎగ్జామ్ సెంటర్ కు టెన్త్ ఎగ్జామ్ ఫస్ట్ పేపర్ కు బదులు సెకండ్ పేపర్ పంపించారు విద్యాశాఖ అధికారులు. ఇది గమనించకుండా పరీక్ష నిర్వహించారు సెంటర్ నిర్వాహకులు. సుమారు గంట తర్వాత ఎగ్జామ్ పేపర్ మారిన విషయం గుర్తించి మళ్లీ 240 మంది విద్యార్థులకు ఫస్ట్ పేపర్ ఇచ్చి ఎగ్జామ్ రాయించారు. పరీక్షా సమయం పూర్తయినా కూడ విద్యార్థులు బయటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనతో ఎగ్జామ్ సెంటర్ను సందర్శించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ విద్యాశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని డీఈవోకు ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ 4 వరకు జరగనున్న టెన్త్ ఎ గ్జామ్స్ ఉదయం 9:30 గంటల నుంచి మధ్యా హ్నం 12:30 గంటల వరకు నిర్వహిస్తున్నారు. 5 లక్షల 9 వేల మంది ఎగ్జామ్స్ రాస్తున్నార ని..వీళ్లకు 2650 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# కన్న తల్లికి కడుపుకోత.. చిన్నారి పైకి దూసుకెళ్లిన మినీ ట్రక్.. ముందు టైరు ఎక్కడంతో..






**హైదరాబాద్ పెన్ పవర్:**రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ రాళ్లగూడ సమీపంలోని దొడ్డి ఇంద్రారెడ్డి కాలనీలో హృదయ విదారక ఘటన జరిగింది. నిర్మాణంలో ఉన్న ఇంటి దగ్గర సిమెంట్ లోడ్ దింపేందుకు అశోక్ లేలాండ్ మినీ ట్రక్ అక్కడకు వెళ్లింది. సిమెంట్ దింపేసి తిరిగి వెళుతున్న సమయంలో ఆడుకుంటున్న ఒకటిన్నర సంవత్సరాల కీర్తి అనే చిన్నారి పైకి మినీ ట్రక్ ముందు టైరు అదుపు తప్పి ఎక్కింది. ఈ ఘటనలో చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలంలోనే చిన్నారి కీర్తి ప్రాణాలు కోల్పోయింది. అల్లారు ముద్దుగా పెంచుకున్న ఒక్కగానొక్క కూతురు.. అప్పటిదాకా ఆడుకుంటూ కనిపించిన బంగారు తల్లి అకాల మరణంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. ఆ హృదయ విదారక దృశ్యం చూసిన స్థానికులు చలించిపోయారు. స్థానికులు కూడా శోక సంద్రంలో మునిగి పోయారు. ఆటో డ్రైవర్?ను పట్టుకుని దేహశుద్ధి చేసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆటో డ్రైవర్?ను అదుపులోకి తీసుకున్నారు. పాప మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## యాంకర్ శ్యామల అరెస్ట్ ని ఆపండి.. పోలీసులకు హైకోర్టు ఆదేశం..




**హైదరాబాద్ పెన్ పవర్:**బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ వ్యవహారంలో తెలుగు యాంకర్ శ్యామలపై హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. దీంతో యాంకర్ శ్యామల తనని అరెస్ట్ చెయ్యద్దంటూ హైకోర్టులో క్వాష్ పిటీషన్ దాఖలు చేసింది. అయితే హైకోర్టు శుక్రవారం ఈ పిటీషన్ ని పరిశిలించింది. అనంతరం యాంకర్ శ్యామలని అరెస్ట్ చెయ్యద్దని పోలీసులకి ఆదేశాలు జారీ చేసింది. అలాగే సోమవారం పోలీసుల విచారణకి హాజరై సహకరించాలని శ్యామలకి సూచించింది. దీంతో యాంకర్ శ్యామలకి కొంతమేర ఊరట లభించిందని చెప్పవచ్చు. ఈ విషయం ఇలా ఉండగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేస్తున్న దాదాపుగా 30మందికి పైగా సినీ సెలబ్రేటీలు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ పై కేసులు నమోదు చేసి విచారిస్తున్నారు. అయితే యాంకర్ శ్యామల గతంలో %ూఅన్ష్త్రీఖ%365 అనే ఆన్ లైన్ గేమింగ్ యాప్?కు యాంకర్ శ్యామల ప్రమోషన్ చేసింది. దీంతో శ్యామలపై కూడా పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి విచారణకి రావాలని పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో తన అరెస్ట్ ని ఆపాలని యాంకర్ శ్యామల హైకోర్టుని ఆశ్రయించగా సానుకూలంగా స్పందించింది.

## అప్పుడు ఫార్మాసిటీని వ్యతిరేకించారు.. ఇప్పుడు భూములు లాక్కొంటున్నారు



**హైదరాబాద్ పెన్ పవర్:**వరుసగా మూడు సార్లు బడ్జెట్? ప్రవేశ పెట్టిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు బీఆర్?ఎస్?ఎమ్మెల్యే హరీశ్? రావు కృత్ఞతలు తెలిపారు.గతంలో ఫార్మాసిటీని వ్యతిరేకించిన కాంగ్రెస్? నేతలు ఇప్పుడు ఫ్యూచర్? సిటీ పేరుతో ప్రభుత్వం భూములు లాక్కుంటుందని హరీశ్? రావు అసెంబ్లీలో అన్నారు. ఇక రైతు రుణ మాఫీ గురించి మాట్లాడిన హరీశ్?.. సగం మందికి కూడా రుణ మాఫీ జరగలేదని విమర్శించారు. రైతుభరోసా కూడా ఇంకా అందరికి అందలేదన్నారు. భట్టి బడ్జెట్? వాస్తవికతలకు దూరంగా ఉందన్నారు. కౌలు రైతులకు సాయం ఎక్కడ చేశారో చెప్పాలని ప్రశ్నించారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఎక్కడ అంటూ ప్రశ్నించిన బీఆర్?ఎస్? ఎమ్మెల్యే హరీశ్?.. ఏడాది కాలంలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదన్నారు. గత బడ్జెట్? కేటాయింపులను పోల్చుతూ మాజీ మంత్రి హరీశ్? రావు అసెంబ్లీలో ప్రసంగించారు.ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన కాంగ్రెస్?.. తరువాత అమలు చేయడం లేదన్నారు. నిరుద్యోగ భృతి.. ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

## లండన్ ఆగమాగం..ప్రపంచంలోనే అత్యంత రద్దీ ఎయిర్‌పోర్టు మూసివేత..ఏంజరిగింది?




**హైదరాబాద్ పెన్ పవర్:**ఆకస్మాత్తుగా పేలిన సబ్‌స్టేషన్.. భారీ ఎత్తున మంటలు వ్యాపించాయి. గంటల కొద్దీ శ్రమిస్తేగానీ మంటలు అదుపులోకి రాలేదు. సబ్ స్టేషన్ లో అగ్నిప్రమాదంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఆ ప్రాంతమంతా అంధకారమయింది. ఎయిర్ పోర్టు మొత్తం చీకట్లు కమ్ముకున్నాయి. దీంతో ప్రయాణికులు పరుగులు పెట్టారు. ఏం జరిగిందో తెలియక ఆందోళన చెందారు. శుక్రవారం ( మార్చి 21) అర్ధరాత్రి నుంచి దాదాపు పది గంటలపాటు లండన్ లోని హీత్రో విమానాశ్రయంలో ఇది పరిస్థితి. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో హీత్రో ఎయిర్ పోర్టులోని ఓ విద్యుత్ బస్ స్టేషన్ ఒక్కసారిగా మంటలంటుకొని పేలిపోయింది. దీంతో ఎయిర్ పోర్టు మొత్తం విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.దీంతో యూరప్‌లో అత్యంత రద్దీగా ఉండే బ్రిటన్‌లోని హీత్రూ విమానాశ్రయం మూసివేశారు అధికారులు. దాదాపు లక్ష ఇళ్లకు విద్యుత్ అంతరాయం ప్రభావం చూపింది. దాదాపు 4వేల ఇళ్లకు ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. ఫ్లైట్ ట్రాకింగ్ సర్వీస్ ఫ్లైట్‌రాడార్ 24 ప్రకారం.. హీత్రోకు వచ్చి పోయే దాదాపు 1,350 విమానాలు ప్రభావితమయ్యాయి. ప్రయాణీకులు తమ ప్రయాణాన్ని తిరిగి షెడ్యూల్ చేసుకోవాల్సి వచ్చింది. ఈ ప్రభావం మరికొన్ని రోజులు ఉండే అవకాశం ఉంది. ఎయిర్ పోర్టు మూసేసిన సమయంలో దాదాపు 120 విమానాలు గగనతలంలో ఉన్నాయి. కొన్నింటిని వెనక్కి తిప్పాల్సి మళ్లించారు. మరికొన్నింటిని లండన్ సమీపంలోని గాట్విక్, పారిస్‌లోని చార్లెస్ డి గల్లె ,ఐర్లాండ్‌లోని షానన్ ఎయిర్ పోర్టులకు మళ్లించారు.

**ఏం జరిగిందంటే..**

బ్రిటన్‌లోని హీత్రూ ఎయిర్ పోర్టులోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. దీంతో ఎయిర్ పోర్టుకు మొత్తం విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో శుక్రవారం(మార్చి21) తెల్లవారుజామున యూరప్ అత్యంత బిజీగా ఉండే హీత్రో ఎయిర్ పోర్టును మూసివేశారు. పశ్చిమ లండన్‌లోని హేస్‌లో రాత్రి 11:23 గంటలకు భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న లండన్ అగ్నిమాపక దళం 10 ఫైరింజన్లు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు. మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడుతుండటంతో సమీప ప్రాంతంలోని స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అగ్ని మాపక సిబ్బంది రాత్రంగా అవిశ్రాంతంగా పనిచేయడంతో ఉదయం 8 గంటలకు మంటలు అదుపుతోకి వచ్చాయని అధికారులు తెలిపారు.

## సమగ్ర, విలువాధారిత విద్య కృషి

**హైదరాబాద్ పెన్ పవర్:** విద్యార్థుల కెరీర్ కన్సల్టింగ్, విద్యా సంబంధిత సహకార, ప్లేస్మెంట్ సహాయం కోసం దక్షిణ రాష్ట్రాల విద్యార్థులకు రీజనల్ కార్యాలయం ఒక వేదికని సంకల్ చంద్ పటేల్ యూనివర్సిటీ అధ్యక్షుడు ప్రకాష్ భాయ్ పటేల్ అన్నారు. చారిటబుల్ ఆర్గనైజేషన్ ద్వారా నడుస్తున్న గుజరాత్ కు చెందిన సంకల్పచంద్ పటేల్ యూనివర్సిటీ (ఎస్పీయూ ) దక్షిణ భారతీయ ప్రాంతీయ కార్యాలయాన్ని హైదరాబాద్ జ్యూబ్లీ హిల్స్ ప్రకాష్ పటేల్ తో పాటు ఎస్పీయూ ప్రొవోస్ట్ ప్రఫుల్ కుమార్ ఉదానీ, రిజిస్ట్రార్ డా. పరిమల్ త్రివేదీ, ౫ాఖఅఇ ప్రిన్సిపల్ డా. పి.జె. పటేల్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్ పటేల్ మీడియాతో మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగం కలిగించే ముఖ్యమైన వనరుగా పని చేస్తుందన్నారు. గుజరాత్ లో విద్య ఆరోగ్య సంరక్షణ కేంద్రాల అభివృద్ధికి కృషి చేస్తున్న తాము, తమ యూనివర్సిటీ విద్యార్థులకు స్కూలింగ్ నుంచి పీహెచ్.డీ. వరకు విద్యార్థులకు ఫిలాంత్రోఫిక్, విలువాధారిత, సమగ్ర విద్యను అందిస్తోందన్నారు.

# భర్తను చంపి డ్రమ్ములో సిమెంట్‌తో పూడ్చిన భార్య కేసు.. విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి



**హైదరాబాద్ పెన్ పవర్:**ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో మాజీ మర్చంట్ నేవీ అధికారి సౌరభ్ రాజ్‌పుత్ హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సౌరభ్ రాజ్‌పుత్‌ను అతని భార్య, ఆమె ప్రియుడు హత్య చేసి, ముక్కలుగా నరికి డ్రమ్ లో సిమెంట్?తో మూసివేసిన విషయం తెలిసిందే. పోలీసుల విచారణలో నిందితులు ముస్కాన్ రస్తోగి ,సాహిల్ శుక్లా భయంకర నిజాలు చెప్పారు. హత్యకు ముందు మత్తు మందుకోసం గూగుల్ సెర్చ్ చేసినట్లు నిందితులు తెలిపారు.


మత్తుమందు కలిపిన లౌకీ కే కోఫ్తే

రాజ్ పుత్ కు లౌకీ కే కోఫ్తే అంటే చాలా ఇష్టం. ఈ వంటకాన్ని తీసుకొని భార్య ముస్కాన్, అతని కుమార్తెను కలిసేందుకు ఇంటికి వచ్చాడు. సంవత్సర కాలంగా భర్తను చంపాలని ఎదురు చూస్తున్న ముస్కాన్ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని వంటకాన్ని వేడి చేస్తానని.. మత్తు మందు కలిపింది. సౌరభ్ అపస్మారక స్థితిలోకి జారుకోగానే.. ఆమె ప్రియుడు సాహిల్ శుక్లాను రప్పించి దారుణానికి పాల్పడింది. నిద్రపోతున్న సౌరభ్ పై కత్తితో దాడి చేసి ప్రాణం పోయేవరకు పొడిచి పొడిచి చంపారని పోలీసులు తెలిపారు.

మందుల పేర్ల కోసం Googleలో ..

ముస్కాన్ ఎటువంటి అనుమానం రాని విధంగా నిద్ర మాత్రలు, మాదకద్రవ్యాలను కొనుగోలు చేయాలని చూసిందని పోలీసుల విచారణలో తేలింది. డిప్రెషన్‌తో బాధపడుతున్నానని చెప్పి శారదా రోడ్‌లోని ఒక వైద్యుడిని సందర్శించి నిద్ర మాత్రలు కోరింది. వైద్యుడు తన కుట్రకు సాయపడే నిద్ర మాత్రలు సూచించకపోవడంతో మందుల పేర్ల కోసం ముస్కాన్ గూగుల్‌లో వెతికింది. ప్రిస్క్రిప్షన్‌లో మరిన్ని పేర్లు జోడించిన తర్వాత ఓ ఫార్మసీ నుంచి నిద్ర మాత్రలు, ప్రాణాంతకమైన ,మత్తుమందుల కాక్‌టెయిల్‌ను కొనుగోలు చేశారు. రాజ్ పుత్ ను చంపేందుకు ఖరీదైన కత్తులు, రేజర్లు, పాలిథిన్ సంచులు కొనుగోలు చేశారని పోలీసులు వెల్లడించారు.

# హైదరాబాద్ మెట్రోలో బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్.. ఇదేంటని అంటున్న అనన్య నాగళ్ళ..




**హైదరాబాద్ పెన్ పవర్:**బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ వ్యవహారం రెండు తెలుగు రాష్ట్రాల్లోని సినీ సెలెబ్రిటీలకి కంటిపై కునుకు లేకుండా చేస్తోంది. అయితే ఇందులో కొందరు అవగాహన లేక బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేస్తే.. మరికొందరు పక్కనవాళ్లు చేస్తున్నారు కదా మనం కూడా చేద్దామని చేశారు. ఇప్పుడు పోలీసులు బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేసేవాళ్ళని టార్గెట్ చెయ్యడంతో భయంతో బిక్కుబిక్కుమంటున్నారు.. అయితే టాలీవుడ్ హీరోయిన్ అనన్య నాగళ్ళపై కూడా బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి విచారణకి హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు.. దీంతో అనన్య సోషల్ మీడియా వేదికగా బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేసినందుకు క్షమాపణలు తెలిపింది. బెట్టింగ్ యాప్స్ గురించి తెలియక అలా ప్రమోట్ చేశానని ఇకపై ఇలా జరగదని తెలిపింది. ఈ క్రమంలో హైదరాబాద్ మెట్రో రైలుపై 1BAT బెటింగ్ యాప్ కనిపిస్తున్న ఫోటోని షేర్ చేసింది. అలాగే "ఒక గవర్నమెంట్ ప్రాపర్టీ ఇలాంటి యాప్‌లను ప్రచారం చేస్తుందో లేదో తెలుసుకోవాల నుకున్నాను.. అలాగే వాటిని ప్రచారం చేయడం ఇల్లీగల్ మనకు ఎలా తెలుసు?" అంటూ క్యాప్షన్ షేర్ చేసింది. దీంతో ఈ విషయం హాట్ టాపిక్ గా మారింది. కొందరు నెటిజన్లు ఈ విషయంపై స్పందిస్తూ ప్రమాదకరమైన బెట్టిఇంగ్ యాప్స్ ని తరచూ లక్షల జన సంచారం కలిగిన మెట్రోరైల్లో ఎలా ప్రమోట్ చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ విషయంపై మెట్రో అధికారులు కచ్చితంగా వివరణ ఇవ్వాలని కోరుతున్నారు.. ఈ విషయం ఇలా ఉండగా నటి అనన్య నాగళ్ళ గత ఏడాది పొట్టెల్, శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ తదితర సినిమాలతో ఆడియన్స్ ముందుకొచ్చింది. ఈ సినిమాలు థియేటర్స్ లో పెద్దగా వర్కౌట్ కాలేదు కానీ ఓటీటీలో మాత్రం బాగానే వర్కౌట్ అయ్యాయి.

# ఈబీసీ వర్గాలకు రాజీవ్ వికాస్ పథకం అమలు చేయాలి


**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు గాను రుణాలు అందించే రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు కూడ వర్తింపజేయాలనీ మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం జీవన్ రెడ్డి శాసన మండలిలో రాజీవ్ యువ వికాస్ పథకం గూర్చి మాట్లాడారు.ప్రభుత్వం బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ వర్గాలలోని యువకులకు స్వయం ఉపాధికోసం ?5 లక్షల రుణాలు ఇచ్చి ఉపాధి మార్గాలా ద్వారా ప్రోత్సహించడం అభినందించాల్సిందేనని పేర్కొంటూ ( ఆర్థికంగా వెనుక బడిన వారికి)ఈబీసీ వర్గాల యువతకు సైతం కల్పించి వారిని ఆదుకోవాలని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఓసి లోని పేద, మధ్యతరగతి వర్గాల మనసులలో ఉన్న బాధను అర్థం చేసుకొని రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హత కలిగించాలని ప్రభుత్వానికి విన్నవించిన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఈబీసీ వర్గాలు అభినందనలు తెలిపాయి.రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఆర్థికంగా వెనుకబడిన కులాలకు అందించి స్వయం ఉపాధితో ప్రోత్సహించాలని ప్రభుత్వానికి సూచించిన జీవన్ రెడ్డికి ఆర్య వైశ్య మహాసభ హక్కుల పోరాట కమిటీ కన్వీనర్ ఉత్తూరి గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు.

# బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ కేసులకు భయపడి.. దుబాయ్‌కి పారిపోయిన హర్షసాయి, ఇమ్రాన్‌ఖాన్! ?

**హైదరాబాద్ పెన్ పవర్:**బెట్టింగ్ యాప్స్ ఉదంతం టాలీవుడ్ లో ప్రకంపనలు రేపుతోంది.. యూట్యూబర్స్ తో మొదలైన బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసుల పరంపర టాలీవుడ్ స్టార్స్ వరకు చేరింది. టాలీవుడ్ స్టార్లు విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్ సహా 25 మంది యూట్యూబర్స్ పై కేసులు నమోదైన సంగతి తెలిసిందే. గురువారం ( మార్చి 20 ) యాంకర్ విష్ణుప్రియ, రీతూ చౌదరిలు పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో విచారణ హాజరయ్యారు. ఇదిలా ఉండగా.. యూట్యూబర్లు హర్ష సాయి, ఇమ్రాన్ ఖాన్ ఇంకా పరారీలోనే ఉన్నారు.

**దుబాయ్‌కి పారిపోయిన హర్షసాయి, ఇమ్రాన్‌ఖాన్! ?**

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ విషయంలో పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో11 మందిపై కేసులు నమోదు కాగా.. వీరిలో హర్షసాయి, ఇమ్రాన్ ఖాన్ దుబాయ్ లేదా బ్యాంకాక్ పారిపోయినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. నోటీసులు ఇచ్చినా వీరు విచారణకు రాకపోవడంతో వీరిద్దరూ ఎక్కడున్నారని పోలీసులు నిఘా పెట్టినట్టు తెలిసింది. ఇప్పటికే టేస్టీ తేజ, కానిస్టేబుల్ కిరణ్ గౌడ్ విచారణ పూర్తయింది. నటి శ్యామల, సుప్రీత, సుధీర్, అజయ్, సన్నీలకు నోటీసులిచ్చారు. వీరి విచారణ తర్వాత మిగతా వారికి సైతం నోటీసులు ఇవ్వనున్నారు. కాగా, నోటీసులకు స్పందించకపోతే అరెస్టు చేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



# ఆశ్చర్యం:కుక్క ముఖంతో ఉన్న సముద్ర పాము..మన నదుల్లోకి ఎలా వచ్చింది..?

**హైదరాబాద్ పెన్ పవర్:**అది పాము..మామూలు పాము కాదు..సముద్ర పాము..ఈ పాము ముఖం కుక్క ముఖం ఉన్నట్లు ఉంటుంది. వెడల్పుగా, రెండు కళ్లు పెద్దవిగా ఉంది. ఇలాంటి పాములు సముద్రంలో ఉంటాయి.. సముద్రంలోని పాములకు ఉండే లక్షణాలకు భిన్నంగా ఉంది దాని ఆకారం..ఇప్పుడు ఆ సముద్ర పాము..అందులోనూ కుక్క ముఖంతో ఉన్న ఈ వింత పాము భారతదేశంలోని ఓ నదిజలాల్లో కనిపించింది. అస్సలు సముద్రమే లేని అసోం రాష్ట్రంలోని కనిపించడం మరీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇప్పుడు దీనిపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తుంది. ఇంతకీ ఈ కుక్క ముఖం ఉన్న వింత సముద్ర పాము విశేషాలు పూర్తిగా తెలుసుకుందాం..

సముద్రంలో నివసించే పాములు అడవుల్లోని వరద మైదానాల్లో ఉండటం ఎప్పుడైనా చూశారు.. ఈ ఆశ్చర్యకరమైన దృశ్యం అస్సాంలోని నల్బరీ జిల్లాలో కనిపించింది. ఈశాన్య భారతంలో మొదటి సారి కుక్క ముఖం పాము కనిపించింది. దీనిని సెర్బెరస్ రిన్ చాప్స్ అంటారు. తెలుగులో నీటిపాము అంటారు.

ఈ పామును సముద్ర పాముల నిపుణుడు జయదిత్య పుర్కాయస్థ ,అతని బృందం గరేమారా గ్రామంలోని వరద కాల్వల్లో దీనిని గుర్తించారు.
ఈ బృందం
అద్భుతమైన అన్వేషణను శాస్త్రవేత్తలను ఆశ్చర్యపర్చింది. దీనికి సంబంధించిన వివరాలను ది జర్నల్ రెప్టైల్స్ అండ్ యాంఫిబియన్స్ జర్నల్ లో ప్రచురించారు.
ఈ కుక్కముఖం పాము గురించి..
ఇది సాధారణ పాము కాదు.. దీనిని సెర్బెరస్ రిన్ చాప్ష్ అంటారు. అంత విషపూరితం కాని సెమీజల జాతి పాము. ఉప్పునీటిలో పెరుగుతుంది. చేపలు, క్రస్టేసియన్లను తిని బతుకుతుంది. ఈ పాములు సాధారణంగా దక్షిణ, ఆగ్నేషియా అంతటా మడ అడవులు, తీర ప్రాంత బుదర మైదనాలు, నదీ ముఖ ద్వారాల్లో కనిపిస్తుంది. భారతదేశంలో, ఇది గుజరాత్, మహారాష్ట్ర, కేరళ, ఒడిశా, తమిళనాడు, తెలంగాణ , అండమాన్ నికోబార్ దీవులు వంటి తీరప్రాంతాలలో
జీవిస్తాయి. అయితే ఇప్పటివరకు లోతట్టు ప్రాంతాలలో కనిపించలేదు. అకస్మాత్తుగా అసోంలో కనిపించడంతో శాస్త్రవేత్తలను అయోమయంలో పడేసింది.




## పదవ తరగతి కేంద్రాలను పరిశీలించినపోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**హైదరాబాద్ పెన్ పవర్:**పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుపరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్, 2023 అమలు,సిద్దిపేట పట్టణంలో ఉన్న పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్ ఆర్ కే టెక్నో స్కూల్ తదితర పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 79 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో పెళ్లిళ్లు ,,పేరంటాలకు ఇలాంటి మటనా.? ఇది తిన్నోళ్లు బతుకుతారా.?



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు, జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో దాడులు కొనసాగుతున్నాయి. హోటళ్లు ,,రస్టారెంట్లు..మటన్,చికెన్ షాపులపై మార్చి 21న ఉదయం నుంచి దాడులు చేస్తున్నారు. లేటెస్ట్ గా డబీర్ పుర మాతాకీ కిడికిలో తనిఖీలు నిర్వహించి... అక్రమంగా నిల్వ చేసిన మాంసాన్ని సీజ్ చేశారు జీహెచ్ఎంసీ అధికారులు. పాడైన మేక, గొర్రె మాంసం నిల్వ చేసి అమ్ముతున్న మహమ్మద్ మిస్బాహుద్దీన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. జీహెచ్ఎంసీ అధికారులు, టాస్క్ ఫోర్స్ అధికారుల ఆధ్వర్యంలో హోటల్ పై దాడులు చేసిన అధికారులు.. 2 క్వింటాళ్ల పాడైన మాంసం రికవరీ చేశారు. పాడైపోయిన మేక, గొర్రెల తలకాయలు, కాళ్ళు, బోటీ, లివర్ లను ఫ్రిడ్జ్ లో స్టోర్ చేసి.. పెళ్ళిళ్ళు హోటల్స్ కి సప్లై చేస్తున్నట్లు గుర్తించారు. రెండ్రోజుల క్రితం గోషామహల్ లో 12 టన్నుల పాడైన మాంసాన్ని పోలీసులు సీజ్ చేశారు. పాడైపోయిన ఈ మాంసాన్ని స్టోర్ చేసి.. తక్కువ ధరకు బల్క్ గా అమ్ముతున్నట్లు దాడుల్లో గుర్తించారు అధికారులు ఎక్కువగా ఓల్డ్ సిటీ అడ్డాగా ఈ దందా నడుస్తున్నట్లు గుర్తించిన అధికారులు దాడులు చేస్తున్నారు. (మార్చి 21)న ఉదయం కొండాపూర్ లోని కాకినాడ సుబ్బయ్యగారి హోటల్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేశారు. కిచెన్ అపరిశుభ్రవంగా ఉండటంతో పాటు డ్రైనేజీ వాటర్ పొంగుతున్నట్లుగా గుర్తించారు అధికారులు. చెడిపోయిన కూరగాయలు, కాలం చెల్లిన ఇతర వస్తువుల వాడుతున్నట్లు గుర్తించారు. హోటల్ లో పని చేస్తున్న స్టాఫ్ కూడా కనీసం హ్యాండ్ గ్లోవ్స్, హెడ్ కాప్స్ కూడా ధరించడం లేదని తెలిపారు ఫుడ్ సేఫ్టీ అధికారులు. ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ కూడా డిస్ ప్లే చేయలేదని చెప్పారు

# కేసీఆర్ క్యాంపు కార్యాలయానికి టులెట్ బోర్డు

**గజ్వేల్ పెన్ పవర్:**మాజీ సీఎం కేసీఆర్‌కు తన సొంత నియోజకవర్గం గజ్వేల్‌లో బీజేపీ కాంగ్రెస్ శ్రేణులు షాకిచ్చాయి. గజ్వేల్.లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి బీజేపీ నాయకులు టులెట్ బోర్డు పెట్టారు..గజ్వేల్ ఎమ్మెల్యే అయిన మాజీ సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి రాకపోవడంపై వాంటెడ్ ఎమ్మెల్యే అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలిచి 15 నెలలైనా కేసీఆర్ ఒక్కసారి కూడా గజ్వేల్ వైపు చూడలేదని బీజేపీ శ్రేణులు ఈ సందర్భంగా అన్నారు. ప్రజలకు వద్దకు రాని కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు..మరోపక్క గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కనబడటం లేదంటూ గజ్వేల్, గౌరారం పోలీసుస్టేషన్లలో యూత్ కాంగ్రెస్ నేతలు వేర్వేరుగా ఫిర్యాదులు చేశారు. కాగా,బీజేపీ నేతల నిరసనపై గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి ఫైరయ్యారు..అల్లరిమూకలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తాళాలు పగలుగొట్టి కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశాయంటూ గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులపై ఫిర్యాదు చేశారు.

## ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి: ఎ.ఓ మల్లేష్ కుమార్

**హైదరాబాద్ పెన్ పవర్:**మండలంలోని రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం సి.బెళగల్ మండలంలోని రైతు సేవ కేంద్రం నందు సి.బెళగల్ మండల ప్రకృతి వ్యవసాయ ఇంచార్జ్ రవి సాగర్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక 2025-2026 తయారు కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలోని వ్యవసాయ శాఖ మరియు సెర్ప్ శాఖల సమన్వయంతో 2025-26 ఖరీఫ్ సాగుకు కార్యచరణ ప్రణాళికలు తయారు చేసుకోవాలని తెలిపారు. అలాగే రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు. పెరటి తోటల పెంపకం గురించి, నవధాన్యాల సాగు గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీసీలు శ్రీను ,గుండమ్మయ్య ఎం.టి వెంకటేష్ ,వ్యవసాయ సహాయకులు శశిదేవి, నాగన్న, నాయక్, చంద్రశేఖర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకటేష్, రాహుల్, తరుణ్ మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## విశ్వ వసు సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించిన హర్యాన గవర్నర్

**సికింద్రాబాద్.. పెన్ పవర్:**విశ్వ వసు నామ సంవత్సర తెలుగు పంచాంగాన్ని హర్యానా గవర్నర్ దత్తాత్రేయ ఆవిష్కరించారు. సికింద్రాబాద్ లోని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంచాంగం ఆవిష్కరించడంతోపాటు తక్షణ సహాయం రక్షణ కవచం పేరుతో ఆపదలో ఉన్న వారిని ఆదుకునే లక్ష్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ఉగాది నేపథ్యంలో తెలుగు సంవత్సరాది నూతన పంచాంగాన్ని ముందస్తుగా ఆవిష్కరించినట్లు తెలిపారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా సాగుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. మానవతా దృక్పథంతో పేద ప్రజలను ఆదుకోవాలని లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు ఆదర్శంగా ఉన్నాయని అన్నారు. ప్రధానంగా విద్య వైద్యం లాంటి ఖర్చుతో కూడుకున్న విషయాలపై స్పష్టమైన వైఖరితో సేవ చేస్తున్న తీరు గొప్పదని కొనియాడారు. తక్షణ సహాయం రక్షణ కవచం అనే నామకరణం తనకెంతో నచ్చిందని, ఇలాంటి కార్యక్రమాలు మునుముందు మరిన్ని చేపట్టి ప్రజాసేవలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. వికసితభారతల లక్ష్యంతో నరేంద్ర మోడీ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తీసుకొని దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. సేవ చేసే దృక్పథం మహిళల్లో ఎక్కువగా ఉంటుందని మహిళలకు గౌరవం దక్కితే సమాజం సరైన పద్ధతిలో ముందుకు సాగుతుందని అన్నారు.

## పదవ తరగతి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి

**సిద్దిపేట: పెన్ పవర్:**పదవ తరగతి పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య హై స్కూల్ ఎస్ ఆర్ కే డిజి హై స్కూల్ పారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రశ్న పత్రాలు ఎన్ని గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరాయి, ఏమైనా సమస్యలు ఉన్నాయా హాజరు శాతం తదితర వివరాలను పరీక్షల నిర్వహణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, విద్యుత్, సెక్యూరిటీ, ఫర్నిచర్, మెడికల్ క్యాంపు తదితర సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం అయినందున పరీక్ష రాస విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని పరీక్ష కేంద్రాలలో చల్లని త్రాగునీరు, ఫ్యాను, ఓఆర్ఎస్ ప్యాకెట్లతోపాటు అవసరమైన ఔషధాలు, మరుగుదొడ్లు తదితర అన్ని సౌకర్యాలను సమకూర్చాలని, ఎలాంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకం

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ శుభ పరిణామం
- ఎస్సీ వర్గీకరణ ఆమోదం గొప్ప విషయం
- యువ వికాసం తో యువతకు చేయూత
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు

**హైదరాబాద్ పెన్ పవర్:** విద్య, ఉద్యోగ రాజకీయ రంగాల్లో బలహీన వర్గాల ప్రాతినిధ్యం పెంచడానికి బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టడం చారిత్రాత్మక నిర్ణయమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బిల్లు 42 శాతం ఆమోదం పొందడం, ఎస్సీ వర్గీకరణకు అంగీకారం తెలపడం, యువ వికాసం పథకం ద్వారా యువతకు చేయూత నందించడం వంటి ప్రతిష్టాత్మక నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్న నైపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి నంది చౌక్ ,కార్గిల్ కొత్త బస్టాండ్ మీదుగా డైమండ్ హోటల్ వరకు అక్కడ నుండి మళ్లీ తిరిగి కొత్త బస్టాండ్ ముందు గల అంబేద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్బంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధినేత పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా ఏ రాష్ట్రాలు చేయలేని సాహసోపేత నిర్ణయాలను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకోవడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీల అమలు చేయడమే కాకుండా ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజల ముందుకు వెళు తుందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా అసెంబ్లీలో బీసీ బిల్లు 42 శాతం ఆమోదం పొందడం శుభపరిణామమని దీని ద్వారా బీసీలకు ఉపాధి, ఉద్యోగ, అవకాశాల్లో రిజర్వేషన్లు పెరుగుతాయన్నారు. అంతేకాకుండా ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపడం గొప్ప విషయమన్నారు.. ఎన్నో ఏళ్లుగా బీసీలు ఎదురు చూస్తున్న రిజర్వేషన్లు బిసి డిక్లరేషన్ ద్వారా బీసీలకల నెరవేరబోతుందన్నారు. బీసీ రిజర్వేషన్లు పెరగడం వల్ల రాబోయే రోజుల్లో అధిక శాతం బీసీలకు అవకాశాలు ఉంటాయన్నారు.. కావున ఈ సదవకాశాన్ని బీసీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేసే ప్రభుత్వం కాబట్టి గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించారన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. అలాగే యువ వికాసం పథకం ద్వారా యువతకు చేయూతనందించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష రూపాయల నుండి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని ఇట్టి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ముఖ్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తే సాధించలేనిది అంటూ ఏదీ ఉండదని కావున కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు.. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు సుమారు నెలకు 5 వేల రూపాయల వరకు ఆర్థిక ఇబ్బందులు తొలగించడం జరిగిందన్నారు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు చాలావరకు పుణ్యక్షేత్రాల దర్శనాలు చేసుకోవడం జరుగుతుందన్నారు.. అలాగే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన తెలియజేస్తూ గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ సమస్య ఉన్న మిడియేటర్ వ్యవస్థ లేకుండా స్వయంగా తనకు సమాచారం అందిస్తే ఆ సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు ఎం.ఎ. నయీమ్, నాయకులు మ్యాకల నర్సయ్య, ఎంబెరి సత్యనారాయణ, చిటిమెల్లి రంజిత్ గుప్తా, మచ్చ కవిత,రిజ్వాన్ పోతుగంటి శంకర్ గౌడ్, అన్నం అనిల్, ఆడెపు మధు ,పుప్పాల ప్రభాకర్, బలిజ రాజారెడ్డి, భూమారెడ్డి, చిట్యాల లక్ష్మీనారాయణ, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, రాంచంద్ రావు, సోగ్రాబీ, ముల్కప్రసాద్, వసీద్ అయూబ్ ,ముజబిత్ తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ కళాశాల విద్యార్థులకు క్షయ వ్యాధిపై క్విజ్ కాంపిటీషన్

**జగిత్యాల,పెన్ పవర్:**మార్చి 24 వ జరిగే ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక గవర్నమెంట్ మెడికల్ కళాశాల విద్యార్థులకు క్షయ వ్యాధి పై క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్ రావు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు, జిల్లా క్షయ వ్యాధి నివారణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అర్చన విద్యార్థులకు క్షయ వ్యాధి, లక్షణాలు అది వ్యాపించే విధానం, బ్యాక్టీరియాను పరీక్షించే విధానాల గురించి, చికిత్సల రకాలు డ్రగ్ సెన్సిటివ్ టిబి, డ్రగ్



రెసిస్టెన్స్ టీబి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ క్షయ వ్యాధిపై అవగాహన పెంచుకొని ప్రజలలో, కుటుంబ సభ్యులలో అవగాహన కల్పించాలని, ఎవరికైనా లక్షణాలు కనిపించినట్లయితే ఆసుపత్రికి పంపించి చికిత్స తీసుకునే విధంగా తోడ్పాటు నందించాలని సూచించారు. అనంతరం తర్వాత అసిస్టెంట్ ప్రొఫెసర్లైన డాక్టర్ నీతూ, డాక్టర్ సుమలత, డాక్టర్ పవన్, డాక్టర్ ప్రవీణ్ విద్యార్థులను 10 గ్రూపులుగా విభజించి క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఇందులో విజేతలైన వారికి మార్చి 24 నాడు జరిగే వరల్డ్ టీబీ డే కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, టీబీ,లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, జి జి హెచ్ ఇంచార్జ్ సూపరిన్టెంట్ డాక్టర్ సుమన్, వైద్య కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ సునీల్, ఎమ్మెస్ డబ్ల్యూ తుంగూరి వెంకటేషం,హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్ ,తరాల శంకర్ ,డిపిపిఎం హరీష్ ,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇది గట్టి బడ్జెట్టా ఒట్టి బడ్జెట్టా

**అసెంబ్లీలో సర్కార్ పై ఎమ్మెల్యే హరీష్ రావు ఫైర్**

**హైదరాబాద్ పెన్ పవర్:** అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతు న్నాయి బడ్జెట్‌పై చర్చలో భాగంగా మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ. శాసనసభకు బడ్జెట్ చాలా ముఖ్యమన్నారు సభలో బడ్జెట్ ఆమోదం ముఖ్యమైన కార్యక్రమమని తెలిపారు. ప్రభుత్వానికి సహనశీలత, ఓపిక ఉండా లన్నారు. ప్రసంగం మధ్యలో మంత్రులు జోక్యం చేసుకోకుండా చూడాలని కోరారు. సభలో ఏం మాట్లాడాలో చెబితే అదే మాట్లాడతామన్నారు. ఆర్థిక మంత్రి భట్టి ప్రవేశపెట్టింది ఇది గట్టి బడ్జెట్టా.. ఒట్టి బడ్జెట్టా చెప్పాలన్నారు. గతేడాది బడ్జెట్‌ను సమీక్షించుకోవాల్సి ఉందని అన్నారు. ఎన్నికలకు ముందు నో ఎల్ఆర్ఎస్, నో బీఆర్ఎస్ అన్నారని ఎన్నికలకు ముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఇవాళ ఎల్ ఆర్ఎస్ కోసం ముక్కుపిండి వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. 30వేల కోట్ల విలువైన భూములు అమ్మకానికి పెట్టారన్నారు. రుణమాఫీ 31వేల కోట్లు సమీకరించుకున్నట్లు గత బడ్జెట్‌లో చెప్పారన్నారు. ఎన్నికల ముందు మార్పు పేరిట వాగ్దానాలు ఇచ్చారని, ఎన్నికల తర్వాత వాగ్దానాలను ఏమార్చారని విమర్శించారు.

**మాట తప్పిందెవరు?**

గతంలో ఫార్మా సిటీకి భూములు సేకరిస్తే కాంగ్రెస్ నిరసనలు చేసిందని, కాంగ్రెస్ వచ్చాక ఫార్మా సిటీ భూములు వెనక్కి ఇస్తామన్నారని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక వెనక్కి ఇచ్చేది పోయి మళ్లీ లాక్కుంటామని చెబుతున్నారన్నారు. ఫార్మా సిటీ పేరును ఫ్యూచర్ సిటీగా మార్చి తిరిగి భూములు లాక్కుంటున్నారని ఆరోపించారు. గతంలో నిర్ధరక ఆస్తులు అమ్మితే ఎలా విక్రయిస్తారన్నారని అన్నారు. రుణమాఫీలో విఫలమైనవారు తమ చిత్తశుద్ధిని శంకిస్తున్నారని గతంలో భట్టి చెప్పారని, అయితే ఇవాళ చేతగానివారెవరు, మాట తప్పిందెవరు?

గతంలో ఫార్మా సిటీకి భూములు సేకరిస్తే కాంగ్రెస్ నిరసనలు చేసిందని, కాంగ్రెస్ వచ్చాక ఫార్మా సిటీ భూములు వెనక్కి ఇస్తామన్నారని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక వెనక్కి ఇచ్చేది పోయి మళ్లీ లాక్కుంటామని చెబుతున్నారన్నారు. ఫార్మా సిటీ పేరును ఫ్యూచర్ సిటీగా మార్చి తిరిగి భూములు లాక్కుంటున్నారని ఆరోపించారు. గతంలో నిర్ధరక ఆస్తులు అమ్మితే ఎలా




విక్రయిస్తారన్నారని అన్నారు. రుణమాఫీలో విఫలమైనవారు తమ చిత్తశుద్ధిని శంకిస్తున్నారని గతంలో భట్టి చెప్పారని, అయితే ఇవాళ చేతగానివారెవరు, మాట తప్పిందెవరు, చిత్తశుద్ధిలేని వారెవరో తెలిపోయిందని మాజీ మంత్రి వెల్లడించారు.

**పెట్టుబడులు ఆగిపోయాయ్:**

ఈసారి బడ్జెట్‌లో కౌలు రైతుల ప్రస్తావనే లేదన్నారు. మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టుకూలీ పెంచినట్లు చెప్పారని, కుట్టుకూలీ 50 నుంచి 75కి పెంచినట్లు చెప్పారన్నారు. రూ.20 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. రైతు బంధు కింద ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తామన్న సంకల్పం ఏమైందని ప్రశ్నించారు. గత బడ్జెట్‌లో పథకం కింద రైతుబంధు నిధులు ఇస్తామని చెప్పారని, రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని చెప్పారని, కౌలు రైతులను రైతులే చూసుకోవాలని చెబుతున్నారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇళ్లకు బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్లు చెప్పారన్నారు. కాంగ్రెస్ పాలనలో 4.5 లక్షల ఇళ్లు కాదు కదా, 4 ఇళ్లు కూడా కట్టలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలు ఇళ్లు కట్టుకుంటే రూ.6 లక్షలు ఇస్తామని గొప్పగా చెప్పారని, ఈసారి ప్రసంగంలో రూ.లక్ష మాయమైందని ఎద్దేవా చేశారు. దళిత, గిరిజనులను ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు.

బీఆర్ఎస్ పాలనలో వాహనాల అమ్మకాలు జోరుగా జరిగాయన్నారు. తెలంగాణలో వాహనాల విక్రయాలు పడిపోయాయని తెలిపారు. దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా అని ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రైజింగ్ అని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారని, సీఎం ప్రచారంతో తెలంగాణకు పెట్టుబడులు ఆగిపోయాయంటూ హరీష్ రావు ఫైర్ అయ్యారు.

తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపాం:

గతంలో దివాళా తీసింది రాష్ట్రం కాదని తమరి ఆలోచనా విధానమన్నారు. కాంగ్రెస్ విధానాలు, పరిపాలనలో దివాళాతనం కనిపిస్తోందన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దివాళా తీయలేదని గమనించాలన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీలు ఆవిరయ్యాయని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కోటి మంది ఉపాధి హామీ కూలీలు ఉన్నారని తెలిపారు. లక్షలోపు మందికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చారన్నారు. ప్రధాన ప్రతిపక్షం సూచనలు తీసుకుంటే ప్రభుత్వానికి మేలు జరుగుతుందన్నారు. 2014లో రూ.62వేల కోట్ల నుంచి 2023 నాటికి రూ.2.31 లక్షల కోట్లకు పెంచామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ ఆదాయం 4 రెట్లు పెంచామని చెప్పుకొచ్చారు. ఆదాయ వనరుల వృద్ధిలో తెలంగాణను నెంబర్‌వన్‌గా నిలిపామన్నారు. బీఆర్ఎస్ కృషితో తెలంగాణలో సాగు విస్తీర్ణం వృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వ అసమర్థతతో లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్న పరిస్థితి అని అన్నారు. చేతి గుర్తు చేతకాని పాలనలో రైతు మళ్లీ అప్పు కోసం చేయి చాచాల్సి వస్తోందంటూ వ్యాఖ్యలు చేశారు. సంపూర్ణ రుణమాఫీ కోసం రూ.49,500 కోట్లు కావాలని మాజీ మంత్రి అన్నారు.

**అన్నింటిలో తగ్గుదలే:**

అందినకాడికి అప్పులు చేసుడు, విచ్చలవిడిగా భూములు అమ్ముడు. ఇదే రేవంత్ మార్కు పాలన. తన పరిపాలన నెగిటివ్ ఎఫెక్ట్ వల్ల రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు తగ్గిపోతుంటే తన వైఫల్యాన్ని కప్పిపుచ్చడానికి సీఎం ఈ మధ్య కొత్త వాదన షురూ చేసిండు. దేశమంతా ఆర్థిక మాంద్యం ఉంది, అందుకే ఆదాయం తగ్గిందని సెలవిస్తున్నాడు. కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఏపీ సహా దేశంలో ఎక్కడా కనిపించని ఆర్థిక మాంద్యం తెలంగాణలోనే ఎందుకు ఉందో మరి. అంతా నాకే తెలుసు అనుకునే సీఎం అజ్ఞానం అహంకారం, అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర ఆదాయం కుంటుపడింది. తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఆర్థిక మాంద్యం వచ్చిందని, ప్రపంచమే స్లో డౌన్ అయ్యిందని ప్రవచనాలు ప్రారంభించారు. ఏ రాష్ట్రానికి లేని ఆర్థిక మాంద్యం మనకే వచ్చిందా? మీ నెగిటివ్ పాలసీలు, మీ నెగిటివ్ పాలిటిక్స్ మూలంగా ఆదాయం కుంటుపడింది.

# ఎస్ఎల్బీసీ లో రెస్క్యూ ఆపరేషన్ 27వ రోజు..

**హైదరాబాద్ పెన్ పవర్:** నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట ఎస్ఎల్బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ శరవేగంగా కొనసాగుతోంది. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన డీ2, డీ1 ప్రదేశాల్లో రెండు మినీ జేసీబీలతో తవ్వకాలు చేపట్టారు. పేరుకుపోయిన బురద మట్టి, టీబీఎం శకలాలను తొలగిస్తూ కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు పంపించారు. ఏడుగురి ఆచూకీ కోసం రెస్క్యూటీమ్ తీవ్రంగా ప్రయత్నిస్తూనే ఉన్నాయి.ఒఓ మిషన్ అడుగు భాగం వరకు తవ్వినా ఆ ఏడుగురికి సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు దొరకలేదు. మరోవైపు టన్నెల్‌లో ఎండ్ పాయింట్ సమీప ప్రాంతం ప్రమాదకరంగా మారింది. తవ్విన కొద్దీ పెరుగుతోన్న నీటి

ఊటతో పాటు ఎండ్ పాయింట్ నుంచి 50 మీటర్ల ముందు వరకు ..పైకప్పు ప్రమాదకరంగా మారింది.చివరి 30 మీటర్లలో రాళ్లు, మెత్తని మట్టిని కదిలిస్తే నీటి ఊట పెరుగుతుందని..పైకప్పు కూడా కూలే అవకాశం వుందని రెస్క్యూ టీమ్స్ సైతం హడలిపోతున్నాయి. రోబోతోపాటు ప్రత్యేక యంత్రాల ద్వారా తవ్వకాలు జరిపేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఎంత లోతుకు తవ్వితే వారి ఆచూకీ బయట పడుతుందో అంచనా అందడంలేదు. ఆశలు సన్నగిల్లుతున్నా సరే అవిశ్రాంతంగా ముందుకు సాగుతున్నాయి రెస్క్యూ టీమ్స్. దాదాపు ఎండ్ పాయింట్ 50 మీటర్ల చేరువకు చేరిన రెస్క్యూ టీమ్స్‌కు ..ఇప్పుడు ఆ 30 మీటర్ల ఆ దూరమే అత్యంత డేంజర్ గా మారింది. భయం భయంగానే సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు.పైనుంచి మరోసారి మట్టి కుప్పకూలే ప్రమాదం ఉండటంతో టెన్షన్ పడుతున్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్మీ,నేవీ ర్యాట్ సహా సింగరేణి టీమ్స్ సెర్చ్ ఆపరేషన్స్‌ను స్పీడప్ చేశాయి.

## ఎస్సీ కార్పొరేషన్ నిధుల మంజూరుకై నాలుగేళ్ళ నిరీక్షణలో అర్హులకు నిరాశ

**ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపణలు**

**హైదరాబాద్ పెన్ పవర్:** దళిత యువతలో వృత్తి నైపుణ్యాలను గుర్తించి 2020–21 గాను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూ లలో అర్హత పొందిన యువతకు ప్రభుత్వం బ్యాంకులలో సబ్సిడీ రుణాలు మంజూరు చెక్ లు వేశారు తప్ప నిధులు విడుదల చేయలేదని నాలుగేళ్ళ నిరీక్షణలో అర్హులైన యువతకు నిరాశే మిగిలిందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపించారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టివివైఎస్ కార్యాలయంలో టివివైఎస్ జిల్లా అధ్యక్షులు కొంగర పవన్, టిపిఎస్ జేఏసీ జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి తో కలిసి పేట భాస్కర్ పాత్రికేయులతో మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలలో సెలెక్ట్ అయిన యువత రుణాలు మంజూరు అవుతాయని గంపెడు ఆశతో అప్పులు చేసి బ్యాంకులలో డిపాజిట్ లు చేశారని ఇప్పటికి వడ్డీలు కడుతున్నారని జగిత్యాల జిల్లా లోనే దాదాపు నూట యాభై మంది అర్హులు వున్నరని ఇకనైనా సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తారనే భరోసాలో వున్న యువతకు ప్రభుత్వం ఈమధ్యనే రాజీవ్ యువ వికాస్ పేరిట కొత్త పథకం ప్రారంభించడంతో ఇన్నాళ్లు గా నిధుల మంజూరు కై నిరీక్షించిన యువతలో నిరాశే మిగిలిందని కనీసం వారికి రాజీవ్ యువ వికాస్ లోనైన మొదటి అవకాశం కల్పించాలని పేట భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల ఎస్సీ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేసేలా వ్యవరించి గత నాలుగేళ్లుగా రుణాలు మంజూరు చేయక దళిత యువతను మోసం చేసిందని ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళిత యువతను ఆదుకోవాలని పేట భాస్కర్ విజ్ఞప్తి చేశారు.

## పదో తరగతి పరీక్షల తొలిరోజే అధికారుల నిర్లక్ష్యం.

**మారిన పేపర్:**

**మంచిర్యాల పెన్ పవర్:** తెలంగాణలో పదో తరగతి పరీక్షలు మొదలయ్యాయి అయితే పరీక్షలు ప్రారంభమైన తొలిరోజే అధికారుల నిర్లక్ష్యం బయటపడింది. ఒక ప్రశ్నా పత్రానికి బదులు మరో ప్రశ్నాపత్రం ఇవ్వడంతో పరీక్ష రెండు గంటలు ఆలస్యంగా మొదలైంది. ఒక సబ్జెక్ట్‌కు ప్రిపేర్ అయితే మరో సబ్జెక్ట్ పేపర్ రావడంతో విద్యార్థులు ఒకింత ఆందోళనకు గురయ్యారు. ఈ విషయాన్ని అక్కడి అధికారులకు తెలియజేయంతో జరిగిన తప్పిదాన్ని గుర్తించారు. వెంటనే మరో పేపర్ తెప్పించి పరీక్ష రాయించారు. అయితే అప్పటికే రెండు గంటలు గడిచిపోయింది. మంచిర్యాల జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది.

జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాయ్స్ హైస్కూల్ పరీక్ష కేంద్రంలో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా పదో తరగతి పరీక్షలు మొదలయ్యాయి. ఉదయం విద్యార్థులంతా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష హాల్లో తమకు కేటాయించిన సీట్లలో కూర్చున్నారు. పరీక్షలు రాసేందుకు సిద్ధమయ్యాయి. అక్కడి ఇన్విజిలేటర్లు ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులకు ఇచ్చారు. అయితే ఆ ప్రశ్నాపత్రాన్ని చూసి విద్యార్థులంతా అవాక్కయ్యారు. ఏంటిది అంటూ ఒకింత భయాందోళనకు గురయ్యారు. ఒక ప్రశ్నాపత్రానికి బదులుగా మరో పేపర్‌ను అధికారులు పంపిణీ చేశారు. విద్యార్థులు దాన్ని గుర్తించి చెప్పడంతో అధికారులు హైరానా పడ్డారు. హడావుడిగా మరో పేపర్ తెప్పించడంతో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా విద్యార్థులు పరీక్ష రాశారు.

కలెక్టర్ సీరియస్?

అయితే ప్రశ్నాపత్రం తారుమారైన విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లింది. దీంతో ప్రశ్నాపత్రాల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం, పరీక్ష ఆలస్యంపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఒక ప్రశ్నాపత్రం బదులు మరో పేపర్ రావడంతో వెంటనే విచారణ జరిపి నివేదిక అందించాల్సిందిగా డీఈవోకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పదో తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాల విషయంలో అధికారుల నిర్లక్ష్యం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# పుచ్చకాయలు కొంటున్నారా.. మంచిదా కాదా అనేది ఇలా తెలుసుకోండి..!

**హైదరాబాద్ పెన్ పవర్:**సమ్మర్ మొదలైంది. ప్రారంభంలోనే ఎండలు ఘోరంగా మండుతున్నాయి. అలా బయటకు వెళ్లి వస్తే బాడీ అంతా డీహైడ్రేట్ అయిపోతోంది. నీళ్లు ఎన్ని తాగినా ఆ ఫీలింగ్ ఉండదు. ఇంకా ఏదో కావాలని అనిపిస్తుంటుంది. దాదాపు సమ్మర్ లో అందరు ఇలాగే ఫీలవుతుంటారు. సూరన్న అంతలా మండుతున్నాడు మరి. ఇలాంటి సమయంలోనే అందరికీ గుర్తొచ్చే కామన్ ఫ్రూట్.. పుచ్చకాయ. అలసి పోయి వచ్చి అలా సోఫాలో కూర్చొని నాలుగైదు పుచ్చకాయ ముక్కలు తింటే.. ఆ మజా వేరు. అయితే సమ్మర్ అందరూ ప్రిఫర్ చేసే పుచ్చకాయ కొనేముందు ఈ టిప్స్ పాటిస్తే కోయకుండానే ఎర్రని గుజ్జుతో.. స్వీట్ స్వీట్ గా ఉండే వాటర్ మిలాన్ ను సెలెక్ట్ చేసుకోవచ్చు.

**గుండ్రంగా ఉండాలా లేదా ఎగ్ ఆకారంలో ఉండాలా.. ఏది బెటర్:**

మంచి పుచ్చకాయ కొనడం తెలియకపోతే టేస్ట్ గా ఉండేది కావాలనుకుంటే దాని ఆకారాన్ని బట్టి కొనండి. రౌండ్ గా ఉన్నది లేదా ఓవల్ షేప్ లో అంటే రౌండ్ గా ఉంటూ పొడవుగా (ఎగ్ లా ) ఉన్నవి ఎక్కువగా అందుబాటులో ఉంటుంటాయి. ఈ రెండింటిలో రౌడ్ షేప్ లో ఉన్నది బెటర్ చాయిస్.




రౌండ్ షేప్ లో ఉన్నది స్వీట్ గా ఉంటుంది. ఓవల్ షేప్ లో ఉన్న కాయలో వాటర్ ఎక్కువగా ఉంటుంది. వాటర్ ఎక్కువగా ఉంటే స్వీట్ నెస్ తక్కువగా ఉంటుంది.

**పసుపు మచ్చలు ఉన్నాయో లేదో చూడండి:**

పుచ్చకాయ తోలుపైన పసుపు పచ్చటి మచ్చలు ఉంటే వాటిని తీసుకోండి. ఎందుకంటే ఎల్లో స్పాట్స్ ఉండే వాటర్ మిలాన్స్ స్వీట్ గా ఉంటాయి. ఎల్లో మచ్చలు వస్తే అది బాగా పండిందని గుర్తు పెట్టుకోండి

**మెష్ మార్కింగ్స్ ఉన్నాయేమో చూడండి:**

పుచ్చకాయపై మెష్ మార్కింగ్స్ ఏర్పడతాయి. అంటే వల ఆకారం. వీటినే వెబ్ స్పాట్స్ అంటుంటారు. ఈ లైన్స్ దగ్గర దగ్గరగా ఉంటే అది బాగా తియ్యగా ఉంటుంది. ఒకవేళ దూరంగా ఉంటే అంత స్వీట్ గా ఉండదని గుర్తుపెట్టుకోండి.

**బరువు ఆధారంగా స్వీట్ గా ఉందో లేదో చెప్పొచ్చు:**

వాటర్ మిలాన్ కట్ చేయకుండా స్వీట్ గా, పండినదా లేదా చెప్పాలంటే బరువును బట్టి చెప్పొచ్చు. పుచ్చకాయలో 90 శాతం నీరే ఉంటుంది కాబట్టి.. ఎక్కువ బరువు ఉంటే అది బాగా పండినదిగా, తియ్యనిదిగా గుర్తించవచ్చు.


**వేలితో కొట్టి కూడా గుర్తించవచ్చు:**

వాటర్ మిలాన్ పండినదో లేదో వేలితో టచ్ చేసి చెప్పవచ్చు. స్వీట్ గా ఉందో లేదో సింపుల్ గా కనిపెట్టవచ్చు. వేలితో లేదా గోళ్లతో ఇలా రెండు సార్లు టచ్ చేయండి. వెదురు బొంగు వచ్చినట్లుగా ఎక్కువ సౌండ్ వచ్చినా.. లేదా తక్కువ సౌండ్ వచ్చినా పండు సరిగా లేదని అర్థం. అలా కాకుండా లోపలి నుంచి ఒక్కసారి టచ్ చేస్తే.. తరంగం మాదిరిగా రెసొనేటింగ్ సౌండ్.. అంటే వైబ్రేషన్ వచ్చినట్లు ఉంటే అది తియ్యగా ఉంటుందని గుర్తించుకోవాలి.

ఈ టిప్స్ తో మీకు క్లారిటీ వచ్చి ఉంటుంది. ఏది పడితే అది తీసుకుని ఇంటివచ్చి.. అరే పండు స్వీట్ గా లేదే.. అనుకునే బదులు ఈ టిప్స్ పాటించి మంచి వాటర్ మిలాన్ ను సెలెక్ట్ చేసుకోండి.

## అలర్ట్: హైదరాబాద్‌లో వడగళ్ల వాన బీభత్సం..

# ఈ రూట్లలో వెళ్లే వారు జాగ్రత్త





**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. శు క్రవారం (మార్చి21) ఉదయం నుంచి గాలులు వీస్తూ వెదర్ కాస్త కూల్ అయ్యింది. సాయంత్రం అయ్యే సరికి వర్షం పడే అవకాశం ఉన్నట్లు మారిపోయింది. రెండు రోజులో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. అన్నట్లుగానే హైదరాబాద్ లో భారీ వర్షం కురుస్తోంది. తీవ్రమైన ఈదురు గాలులకు తోడు ఉరుములు, మెరుపులతో వర్షం పడుతోంది. బలమైన గాలులతో వడగళ్ల వాన కురుస్తుండటంతో నగరవాసులు ఇళ్లలోకి వెళ్లిపోయారు. మియాపూర్, చందానగర్, మదినగూడ, లింగంపల్లి, పటాన్ చెరు, అమీన్ పూర్ ప్రాంతాల్లో భారీ వడగళ్ల వాన కురుస్తోంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. భారీ వర్షం కురుస్తుండటంతో అక్కడక్కడ కరెంటు సరఫరా ఇబ్బందులు ఉండవచ్చునని విద్యుత్ శాఖ తెలిపింది.

శుక్రవారం తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ లోని పలు ప్రాంతాల్లో ఉరుములు,మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన పడుతోంది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వెంటనే సంబంధిత జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించాలని సీఎస్ శాంతి కుమారిని ఆదేశించారు.

## పాలు పొంగకుండా ఈ టిప్స్ పాటించండి..

## గిన్నెలో అలా కుదురుగా మరుగుతాయి అంతే..!





**హైదరాబాద్ పెన్ పవర్:**కిచెన్ లో వంట చేస్తున్నప్పుడు ఆ వేడికి అప్పుడప్పుడు చికాకు వస్తుంటుంది కదూ. దానికి తోడు పాలు, టీ పొంగినప్పుడు ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పాలు, లేదా టీ పొంగినపుడు గిన్నెకు అంటుకుని మరకలు పడటం, స్టవ్ పైన పొంగడంతో జిడ్డుగా మారడం.. గ్యాస్, మిల్క్ కలిసి ఏదో కాటు వాసన రావడం.. ఇవన్నీ కిచెన్ లో చికాకు తెప్పించే అంశాలే. పాలు పొంగకుండా.. గిన్నెలోనే అలా కుదురుగా మరగాలంటే కొన్ని టిప్స్ పాటిస్తే సరిపోతుంది. అవేంటో చూద్దాం..

**పాత్రకు నెయ్యి లేదా బటర్ అప్లై చేయండి:**

పాలు, టీ వేడి చేసే ముందు గిన్నెకు పై భాగంలో (ఎడ్జ్) బటర్ లేదా నెయ్యి అంటించండి. పాలు పొంగి నురగ బయటకు పడకుండా ఉంటుంది. ఈ చిన్న ట్రిక్ తో పాలు పొంగకుండా, స్టవ్ పాడవ్వకుండా చేయొచ్చు.

**గిన్నె పై భాగంలో స్పూన్ ఉంచండి:**

పాలు మరిగిస్తున్నపుడు పాత్ర పై భాగంలో చెక్కతో చేసిన స్పూన్ ఉంచండి. ఇది పాల నురగ పొంగి కిందకు పడకుండా ఆపుతుంది. దాదాపు నురగను కంట్రోల్ చేస్తుంది. పాల నుంచి వచ్చే టెంపరేచర్ ను కంట్రోల్ చేయడం వలన పాలు పొంగకుండా ఉంటాయి.

**లో ఫ్లేమ్ లో మరిగించండి:**

ఎక్కువ వేడి తగలడం వలన టీ, మిల్క్ కు వెంటనే నురగలు (ఫోమ్) ఏర్పడే స్వభావం ఉంటుంది. అందుకోసం చిన్న మంటతో లేదా మీడియం ఫ్లేమ్ తో మరిగించండి. పాలను కలపడం వలన పొంగకుండా నిరోధించవచ్చు.

**పాత్రపైన స్టీల్ స్పూన్ ఉంచండి:**

చెక్క స్పూన్ లేకపోతే గిన్నె పైన స్టీల్ స్పూన్ పెట్టినా నురగను కంట్రోల్ చేస్తుంది. టెంపరేచర్ ను కంట్రోల్ చేయడం వలన పాలు పొంగకుండా ఉంటాయి.

పెద్ద గిన్నెను వాడండి:

తక్కువ పాలు ఉన్నాయి కదా చిన్న పాత్రలను వాడటం వలన కూడా పొంగే అవకాశం ఉంటుంది. అందుకు బదులుగా పెద్ద పాత్రలను వాడితే పాల నురగ పైకి వచ్చినా.. మళ్లీ తగ్గిపోతుంటుంది. దీంతో పాలు పొంగకుండా ఉంటాయి. ఈ టిప్స్ వాడి కిచెన్ లో సింపుల్ గా.. చికాకు లేకుండా పాలు, టీ లాంటి డ్రింక్స్ ను మరిగించండి.